# అమెరికా మండపు

అడల్ట్స్ ఓన్లీ కథ

A

భార్యని ఎయి ్పోర్ట్‌లో ధింపి, సెండాఫ్ ఇచ్చి, వచ్చి
అపార్ట్‌మెంట్ డో తెరిచాడు భార్గవ. ిజంగా నాలు
గైదు రోజుల క్యాం పుకి అవన్నీ చెయ్యక్కర్లేదు. ఆమె
కారు ఆమెకుంది. క్యాంపులు ఆమె ఉద్యోగంలో
భాగమూ, రొటీన ు. అయినా తన ప్రేమ ప్రకటించుకు
నేందుకు అవకాశ ు వచ్చింది, వదులుకోవడం ఎందు
కని. కాథరిన్‌ను ఓ ను హృదయపూర్వకంగా ప్రేమిం
చడం లేదు కనుక ఇలాంటి ప్రదర్శనలు మరింత అవ
సరం. తను పదికా లాలపాటు అమెరికాలో వుండా
లంటే ఉండాలి వ ి.

కాథరిన్ అందగ త్తేమీ కాదు. విచిత్రంగా
పరిచయమైంది న యార్క్‌లో. పరిచయం,
స్నేహం, ప్రేమ, మె క్కి పెళ్లయిపోయింది.
తనవరకూ ఒకరక ంగా మ్యారేజ్ ఫర్ కన్వీ
నియన్స్, అంతే. అ ెరికాలో అనుకుం
దుకు కాథరిన్‌తో ి వాహం ఒక ఆయుధం.

"నేనూ,మా చెల్లీ అంతే ఇద్దరికీ ఇండియా అంటే ఇష్టం. ఇండియా...
ముఖ్యంగా తాజ్‌మహల్ చ ూడాలని కోరిక. ఇద్దరమూ ఇండియా
గురించి తెగ చదివాం. తె మాట్లాడుకునేవాళ్లం. మాకు తెలుగు
కొంచెం వొచ్చు" అంది కా థరిన్ పెళ్లికి ముందు ప్రేమపర్వంలో.


"నాకు-అమెరికాలాగ నవ్వాడు తను.

చర్చిలో పెళ్లి. పెళ్లికొ ంది కాథరిన్ చెల్లెలు వీనస్. పెళ్లి జరిగిపో
యాక కాని పరిచయం చె య్యలేదు కాథరిన్ హడావి
డిలో.

కాథరిన్, వీనస్ అక్కా చెల్లెళ్లంటే నమ్మడం
చాలా కష్టం. వీనస్ చాలా సౌందర్యవతి. సౌష్ట
వమూ, సుందరమూ వున్న విగ్రహం.
గులాబీరంగు శరీరం, నీలి ళ్లు, కొన
తేలిన ముక్కు, ఎత్తుపల్లా ంపులూ,
ఎక్కడ ఎలా అమరవలసి క్కడ
అమరి ఆమెను అద్భుత స ుందరిని
చేశాయి. ఒక్క మచ్చయిన చర్మం మీద
లేని ఆమె, మచ్చలేని చంద ుమే.
యాపిల్ బుగ్గలూ, గు లాబీరేకుల పెద
వులూ ఆమె అందాలకు ఓ నపు ఆకర్షణలు. ఆ

వక్షోజాల నడుమ లోయలో తలదా
చుకుని సేదదీరని మగజన్మ ఎందుక
నిపించేసింది భార్గవకు, ఆమెను
చూసిన తొలిచూపులోనే. పసందైన
ఆ పాశ్చాత్య సౌందర్యాన్ని కౌగలించు
కుని, ముద్దుపెట్టుకుని, మోహం
తీర్చుకోని మగపుట్టుక ఎందుకనిపించే
సింది, ఆ క్షణాలలో.

వీనస్‌ని పెళ్లి చేసుకోలేనందుకు, కాథరి
న్‌ను చేసుకున్నందుకూ కూడా మనసులో తెగ
పశ్చాత్తాపపడిపోయాడు. ఒకవేపు పెళ్లి తంతు జరుగుతూండగా అటువంటి ఆలో
చనలు మహాపాపం అనిపించినా, మనసు చెప్పినట్లు వినలేదు వీనస్
అందాలు చూశాక. ఆ రూపం హృదయంలో శాశ్వతంగా ముద్రిం
చబడిపోయింది. అందుచేత కాథరిన్ పట్ల ప్రేమని తెచ్చిపె
ట్టుకుని ప్రదర్శించవలసి వస్తోంది. డోర్ తెరిచేసరికి
ఎదురుగా గోడమీద తనదీ కాథరిన్‌దీ పెళ్లి
ఫోటో. ఆ గోడకానుకుని వున్న
టేబుల్ మీద ఫోటోలో
కాథరిన్, తను,
వీనస్.



ఆ ఫోటోని చేతిలోకి తీసుక ని, ఫోటోలోని వీనస్‌ని ముద్దు పెట్టుకుంటూంటే టెలి ఫోన్ రింగ్ అయింది. రిసీవర్ ందుకున్నాడు.

"వీనస్‌ని. టెక్సాస్‌లో మూ రోజులు మోడలింగ్ వర్క్ వుంది. రాత్రి ఎనిమిదికి మీ ఇంటికి వస్తున్నాను"

భార్గవ మనసు ఆనందంత ఎగిరి గంతులేసింది. ఎంత చక్కని అవకాశం!

"వెల్‌కమ్... కాని, కాథీ క్యాం ప్‌కెళ్లింది. మూడురోజులపాటు వుండదు" చెప్ప డమే మంచిదనిపించింది.

"నువ్వున్నావుగా!" టెలిఫో ోలో కూడా చిలిపితనం వినిపించిన నవ్వు.

"ష్యూర్. హార్టీ వెల్‌కమ్" వ ి చెప్పాడు.

వీనస్ కట్ చేసేసింది. చేతి ని వీనస్ ఫోటోకి అతను మళ్లీ ముద్దులు పెట్టుకు న్నాడు. అవకాశం వస్తుందనే ఆ వుందికాని ఇంత త్వరగా అందుతుందనుకోలేదు. ఇక్కడ కాథరిన్ వుండనిదీ, వీన వుండేదీ మూడురాత్రులు. ఈ మూడు రాత్రులూ తమకి వసంత రాత్రులే. తన జీ తంలో మధురాతి మధురంగా వుండిపోయే మధుర స్మృతులే.

'నువ్వున్నావుగా!' ఎంత అ ంతంగా చెప్పిందీ వీనస్! అమెరికన్ కనుక నీతి శీలలు వదులుగా వుంటాయి. ై ా పాతికేళ్లొచ్చినా పెళ్లికాని అమ్మాయి. ఆర్టిస్టు. అంతగత్తె. ఆరోగ్యవంతురాలు. న్నిటికన్నా తను ఇండియన్. అమెరికా స్త్రీలకి భార తీయ పురుషులంటే మహా మో . తన రొట్టె విరిగి నేతిలో పడిందన్నమాట, మూడు రాత్రులపాటు. వీనస్ కొ ాబిళ్ల. కలకత్తా రసగుల్లా.

ఎప్పుడెప్పుడు ఎనిమిదవుత దా అని కొత్తపెళ్లికొడుకు శోభన ముహూర్తానికె దురు చూస్తున్నట్లే తహతహలా పోగాడు అతను. మంచి డ్రింక్స్ ఉన్నాయో లేదో చూశాడు. చక్కని భోజనం సిద్ధ చేశాడు. బెడ్‌రూమ్‌ని నీటుగా సర్ది ఎయిర్ ఫ్రెష్ నర్స్ స్ప్రే చేశాడు. రాబోయే వీన కి వి.ఐ.పి వెల్‌కమ్‌కి అన్ని ఏర్పాట్లూ స్వయంగా చేసి, వీనస్.. గాడెసాఫ్ లవ్... అ ుకుంటూ తను కూడా స్నానం చేసి మన్మథుడిలా తయారయ్యా ు, ఆమెకి స్వాగతం పలికేందుకు. ఆమె వ ), కొంచెం సేపు విశ్రాంతి తీసుకుని, స్నాన చేసి దేవకన్యలా తయారయింది. అ ామె మీంచి కళ్లు తిప్పుకోలేకపోతున్నా ు.

డ్రింక్స్ తాగుతూ, డిన్నర్ చేస్తున్న సమయంలో "ఎంత అం ర మైనదానివి!... నువ్వు అందానికి నిర్వచనం... వీనస్ నీకు తగిన పేరు..." అంటూ అవకాశం దొ ి నప్పుడల్లా పొగడ్తలతోనూ, సౌందర్య ప్రశంసలతో ముంచెత్తే ా డామెను.

"ఈ పల్చని నైటీలో మబ్బు ) రల వెనక చందమామలా ఉంది సౌందర్యం. ఆ పొరలు తొలగితే ఎలా వుంటుందో. ఊహించలేక ఉత్కంఠతో నాకు ఊపిరాగిపోయే ట్లుంది" అంటూ ఆమెని దగ్గరకి తీసుకోబోయాడు.

"అప్పుడే గుడ్‌నైట్ కిస్సా? నాకింకా నిద్ర రావడంలేదే. ఎలెవ న్ ఈజ్ టూ ఎర్లీ" అందామె అతని దూరంగా జరుగుతూ.

"గుడ్‌నైట్ కిస్ కాదు. బెడ్‌నైట్ కిస్..



వీనస్! నాకు చాలా ఆత్రంగా వుంది"

"దేనికి?"

"అమాయకత్వం నటించకు. నన్నింకా ఆటలు పట్టించకు.. ప్లీజ్"

"ఏమిటి నువ్వనేది?"

"నానోట చెప్పించాలనా? సరే... వీనూ! ఐ లవ్ యూ. ఐ వాంట్ యు"

తెల్లబోతూ చూసిందామె! "తప్పు కదూ?"

"ఎంతమాత్రమూ కాదు వీనస్! మీ అక్కలాగే నువ్వూ భారతదేశం... తెలుగు భాష... సంప్రదాయాలూ... ఆచారాలూ గురించి తెలుసుకున్నావు. ఔనా?"

"ఐతే?"

"ఏ మొగుడూ లేకపోతే అక్క మొగుడే గతి, ఆడపడుచు అర్ధమొగుడు వంటి సామెతలు చదివే వుంటావు. బావ-మరదళ్ల శృంగార కథలూ చదివే వుంటావు"

"ఊ"

"మరి నీకర్థం కాలేదూ. మరదలంటే బావగారికి భార్యలాంటిదే అని? అప్పు ప్పుడు బావగారి సరదా తీర్చే..."

"స్టాప్!" అరిచింది వీనస్.

"భారతదేశంలోని వివాహ వ్యవస్థ యొక్క పవిత్రతనీ, భార్యాభర్తల అనుబంధపు శాశ్వతత్వాన్నీ మెచ్చుకుంటాం మేము. పై పై మెరుగులే అవి.. అని నిరూపిస్తున్నావు నువ్వు. చూడబోతే ఇండియన్ల కంటే అమెరికన్లే నయమనిపించేటట్లుంది నీ ప్రవ ర్తన..."

## శ్రేయ తెలివి

ఇష్టం, సంతోషం సినిమాల ద్వారా తెలుగు తెరపై ప్రత్యక్షమైన శ్రేయ ఇప్పుడు తన రెమ్యూనరేషన్‌ని పెంచేసింది. వచ్చే ఆర్నెల్లవరకూ తాను ఖాళీగా లేనని ఆ తరువాత ఏమైనా కాల్షీట్లు కావాలంటే ఇస్తానంటోంది. 'నాగార్జునతో చేసిన సంతోషం సినిమా నాకు పెద్ద బ్రేక్‌నిచ్చింది' అంటూ తెగ సంబరపడిపోతోంది. ఈ అమ్మడు ఇప్పుడు తీసుకుంటున్న పారితోషికం 20 లక్షలు. డిమాండ్ ఉన్నప్పుడే నాలుగు డబ్బులు సంపాదించుకోవాలంటూ చాలా తెలివిగా చెబుతోంది.

"ఎందుకని? అమెరికన్‌లది ఫ్రీ లవ్..."

"కాని... వివాహం వద్దకు వచ్చేసరికి అమెరికన్ల దృక్పథమే సరైనది. లీగల్‌గా జరిగే వివాహం వల్ల రెండు కుటుంబాలూ ఎలా దగ్గరౌతాయో- ఫాదరి న్‌లా (భర్త తండ్రి తనకీ తండ్రే అని ధ్వనిస్తూ)... మదరి న్‌లా (వివాహంతో జీవన సహచరుడి తల్లి తనకీ తల్లే అని అర్థం చెబుతూ) మొదలైన మాటలే చెబుతాయి. ఆ లెక్కన నేను నీకు సిస్టరిన్‌లాని. అంటే వివాహం వల్ల సోదరినైనదానిని. నువ్వు నాకు బ్రదరిన్‌లావి... అంటే సోదర సమానుడివి. మనమధ్య శృంగార సంబంధం మా సంప్రదాయం ప్రకారం నిషిద్ధమే. నువ్వు అక్కని పెళ్లిచేసుకొని ఉండకపోతే అది వేరే విషయం. ఏదేమైనా ఏకపత్నీవ్రతుడయిన రాముడు పుట్టిన దేశంలో పుట్టావు. అందుకనేనా అక్కపట్ల.. అదే.. నీ భార్యపట్ల విశ్వాసంగా వుండు. అక్క నిన్ను పెళ్లి చేసుకున్నది ఆ ఆశతోనే. గుడ్‌నైట్..." అంటూ ఆమె గదిలోకి వెళ్లి తలుపేసుకుంది.

భార్గవ వెర్రిమొహం వేసుకుని వుండిపోయాడు.